



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

జిల్లాల అనుబంధం






•సంపుటి : 4 •సంచిక : 225 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 12 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-




# హైడ్రా 262 నాటౌట్

## ప్రాంతాల వారీగా స్కోర్ షీట్ ..

**అక్షరవిజేత ,హైదరాబాద్ :** కేవలం రెండు నెలలు.. 111 ఎకరాల స్వాధీనం.. 262 అక్రమ నిర్మాణాలు నేలమట్టం.. ఇంకా కొనసాగుతున్న బ్యాటింగ్.. ఇదీ హైదరాబాద్ లో హైడ్రా హల్ చల్. చెరువులు, ప్రభుత్వ భూములను అక్రమార్కుల చెర నుంచి విడిపించేందుకు ఏర్పాటైన ఈ సంస్థ తన దూకుడు చూపుతోంది. తాజాగా తన పనితీరుపై నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్టీఎల్), బఫర్ జోన్ లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న ఈ సంస్థ నిబంధనలను పాటించకుంటే ఏమాత్రం ఉపేక్షించడం లేదు.

### అత్యధికం అమీన్ పూర్..

హైడ్రా నివేదించి ప్రకారం చూస్తే సికింద్రాబాద్ రాంనగర్ మణెమ్మ గల్లీలో 3, గగన్ పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్ పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను తొలగించింది. అత్యధికంగా అమీన్ పూర్‌లో 51, మాదాపూర్ సున్నం చెరువులో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. కాగా, ఐపీఎస్ అధికారి, డీఐజీ ర్యాంకుల్లో ఉన్న ఏవీ రంగనాథ్ హైడ్రా కమిషనర్ గా వ్యవహరిస్తుండగా.. మంగళవారం దానికి 15 మంది సీఐలు, 8 మంది ఎస్ఐలను కేటాయించింది. త్వరలో పోలీస్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయనుంది. ఈ టీమ్ ఆక్రమణల కూల్చివేత కోసం పనిచేయనున్నారు.

### ఈ 111 ఎకరాలలో..

ఇప్పుడు హైదరాబాద్ లోనే కాదు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం ఏదంటే.. హైడ్రానే. ఎందుకంటే అక్కినేని నాగార్జున వంటి సినీ హీరోకు చెందిన కన్వెన్షన్ నే ఒక్కసారిగా నేలమట్టం చేసింది. ఇంకా పలు ప్రముఖ నిర్మాణ సంస్థలకూ నోటీసులిచ్చింది. హెచ్చరికలు చేసినా నిర్మాణాలు చేస్తున్న వాటినీ కూల్చివేస్తోంది. ఇలా కూల్చివేసిన మొత్త నిర్మణాలు 262 కావడం గమనార్హం. ఇక ఎకరం వంద కోట్లు దాటి పలుకుతున్న హైదరాబాద్ లో 111 ఎకరాలను స్వాధీనం చేసుకోవడం అంటే మాటలు కాదు.

### ఆక్రమణలు వదిలి తప్పుకొంటే గౌరవం..

ఆక్రమణలను క్రమబద్ధీకరణ చేసేది లేదని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. ఆక్రమణలతో వరదలు ఉప్పెనలా మారి పేదల ఇళ్లను ముంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను ఆక్రమణల నుంచి విడిపించడమే హైడ్రా లక్ష్యంగా స్పష్టం చేశారు. అంతేకాదు.. ఆక్రమణలను వదిలి గౌరవంగా తప్పుకోవాలని కూడా సూచించారు. కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా కోర్టుల్లో కొట్లాడుతామని రేవంత్ స్పష్టం చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలో పేదల ఆక్రమణలు ఉన్నాయని చెప్పారు.

# కోచింగ్ సెంటర్స్‌ను కంట్రోల్‌లో పెడతాం..

## మంత్రి శ్రీధర్ బాబు



**అక్షరవిజేత హైదరాబాద్ :** పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లు, నీట్, ఎంసెట్‌లాంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణనిచ్చే సంస్థలపై కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను రాష్ట్రంలో అమలు చేస్తామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. కోచింగ్ సెంటర్లపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో అభ్యర్థుల భద్రత, ఫీజుల భారంపై ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయామని తెలిపారు. విద్యారంగ సంస్కరణలపై బుధవారం సచివాలయంలో అధ్యక్షతన జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పలు అంశాలపై ఉన్నతాధికారులకు ఆయన మార్గదర్శకం చేశారు. సమావేశంలో సబ్ కమిటీ సభ్యురాలు పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమశాఖల మంత్రి ధనసరి అనసూయ పాల్గొన్నారు.

ఇంజినీరింగ్, మెడిసిన్ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ నిర్వహిస్తున్న కొన్ని సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా జూనియర్ కాలేజీలను నడుపుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని శ్రీధర్ బాబు తెలిపారు. కోచింగ్ సెంటర్ల నియంత్రణపై కేంద్రం గైడ్‌లైన్స్‌ని అమలు చేసి వీటిని కట్టడి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్, ఇంటర్మీడియట్ కళాశాల ఫీజుల నిర్ధారణపై నియంత్రణ కమిటీ ఏర్పాటే చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు శ్రీధర్‌బాబు వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్స్‌ను ప్రతిభా కేంద్రాలుగా తీర్చిదిద్దగలిగితే పేద విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని మంత్రి పేర్కొన్నారు. అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్‌ను వేర్వేరుగా నడపడంతో మానవ వనరుల వృథా జరుగుతోందని రెండింటిని విలీనం చేసే అంశంపై అధ్యయనం చేసి నివేదిక అందించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని ఆదేశించారు.

విద్యార్థులు లేని 1,600 పాఠశాలల్లోని ఉపాధ్యాయులను ఇతర స్కూల్స్‌ను బదిలీ చేయాలని సూచించారు. డిగ్రీ కళాశాలల్లో బీఏ కోర్సుల పాఠ్య ప్రణాళికలో మార్పులు చేసి విద్యార్థులను ఉద్యోగాలకు సంసిద్ధం చేసేలా శిక్షణ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని తొమ్మిది పాలిటెక్నిక్ కాలేజీలను ఇంజినీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసే పనులను వేగవంతం చేయాలని చెప్పారు. మాసబ్ ట్యాంక్, రామంతాపూర్, వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, కొత్తగూడెం, సికింద్రాబాద్, కులీకుతుబ్ షా పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్ కాలేజీలను ప్రారంభిస్తామని తెలిపారు. విద్యాప్రమాణాల్లో రాష్ట్రం 34వ స్థానంలో ఉండడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. రెండేళ్లలో ఈ దుస్థితి నుంచి బయటపడాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. అన్ని పాఠశాలలు, కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూములను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌ని ఈ దిశలో ముందడుగు వేసేలా చూడాలని తెలిపారు. డిగ్రీ కాలేజీల్లోని పబ్లిక్ పాలసీ విద్యార్థులను ఏడాది పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల వద్ద ఇంటర్న్‌లుగా పనిచేసే అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. దాంతో వారికి ప్రభుత్వ పాలనపై అవగాహన కలుగుతుందని తెలిపారు. విద్యా వ్యవస్థలో కృత్రిమ మేధను వినియోగించాలని కోరారు. పాలిటెక్నిక్, ఐటీఐ కోర్సులు చదివే విద్యార్థులకు పరిశ్రమల్లో ఆన్ హ్యాండ్ శిక్షణనిస్తే వారికి వెంటనే ఉద్యోగాలు దొరుకుతాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల వినూత్న ఆలోచనలు, సృజనను బయటకు తెచ్చేలా ప్రతి కళాశాల డిజిటల్ మ్యాగజైన్‌లను నడపాలని సూచించారు. బీకాం, బీబీఏ, ఎంబీఏ విద్యార్థులకు బీఎఫ్ఐసీ సంస్థల్లో శిక్షణ ఇప్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. ట్రిపుల్ ఐటీల్లో బయో సైన్సెస్, ఫార్మా కోర్సులను వచ్చే ఏడాది నుంచే ప్రవేశ పెట్టేలా పాఠ్యాంశాలు రూపొందించాలని ఆదేశించారు.

# బస్సులో విద్యార్థికి గుండెనొప్పి..

## ప్రాణాలు కాపాడిన సిబ్బందిని అభినందించిన సజ్జనార్



**అక్షరవిజేత ,హైదరాబాద్ :** ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ విద్యార్థికి గుండెనొప్పి వచ్చింది. బాధిత విద్యార్థికి సకాలంలో వైద్యసాయం అందించి, ప్రాణాలు కాపాడిన సిబ్బందిని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అభినందించారు. భైంసా డిపోకు చెందిన కండక్టర్ జి గంగాధర్, అద్దె బస్సు డ్రైవర్ బి గంగాధర్‌ను హైదరాబాద్ బస్ భవన్‌లో బుధవారం ఉన్నతాధికారులతో కలిసి సజ్జనార్ ఘనంగా సన్మానించి.. నగదు బహుమతులను అందజేశారు.

ఈ నెల 9న భైంసా నుంచి నిర్మల్‌కు వెళ్తున్న బస్సులో ఓ 12 ఏళ్ల విద్యార్థి కిరణ్‌కు ఒక్కసారిగా గుండె నొప్పి వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ గంగాధర్ అప్రమత్తమై బస్సును పక్కకు ఆపించారు. డ్రైవర్ గంగాధర్‌తో కలిసి ప్రాథమిక చికిత్సను అందించారు. ఆరోగ్యపరిస్థితి విషమించడంతో వెంటనే కిరణ్‌ను బస్సులోనే సమీపంలో ఉన్న నర్సాపూర్ పీహెచ్‌సీకి తరలించారు. సకాలంలో ఆస్పత్రికి తీసుకురావడం వల్ల కిరణ్‌కు ప్రాణాప్రాయం తప్పిందని వైద్యులు తెలిపారు.

సమయస్ఫూర్తితో వ్యవహరించి 12 ఏళ్ల విద్యార్థి ప్రాణాలను కాపాడిన డ్రైవర్ గంగాధర్, కండక్టర్ గంగాధర్‌లను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మెచ్చుకున్నారు. ఆపద సమయంలో సేవాతత్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు.. వారికి ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు.

ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీదేవి, చీఫ్ పర్సనల్ మేనేజర్ ఉషాదేవి, భైంసా డిపో మేనేజర్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ 80 ఫోన్లు స్వాధీనం



**అక్షర విజేత సిద్దిపేట** సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

20 తారీకు-ఏప్రిల్-2023 నుండి బుధవారం 11 తారీకు వరకు 1245 సెల్ ఫోన్లు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మేడమ్ గారు మాట్లాడుతూ ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.

11 తారీఖు బుధవారం రోజు వరకు జిల్లాలో సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా 1245 సెల్ ఫోన్లు రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది.సెల్ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడకండి.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని సిద్దిపేట పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా.. ఎక్కడైనా పోగొట్టు. కున్నా.. ఎవరైనా దొంగిలించినా.. ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది.. అదే సీఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్. సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కమిషనర్ తెలిపారు.

సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవాలి కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ముందుగా ఫిర్యాదు చేయాలి, లేదా మీసేవ కేంద్రానికి వెళ్లి డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .సి ఈ ఐ ఆర్ గౌట్ ఇన్.అనే వెబ్సైట్లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ అనే లింకై క్లిక్ చేసి, సెల్ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి.

దీంతో పాటు ఏరోజు, ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా, పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ఫోన్ నెంబర్ ఇవ్వాలి. ఇదంతా.. పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. ఏ కంపెనీ మొబైల్ అయినా సీఈఐఆర్ విధానం 24 గంటల్లోపు ఫోన్ పని చేయకుండా చేస్తుంది. సెల్ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి అన్/ ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేసి.. ఐడీ నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

సీఈఐఆర్ వెబ్సైట్ పై అవగాహన కార్యక్రమాలు

సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం: సెల్ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరికీ సీఐఈఆర్ గురించి తెలిసేలా పోలీస్ స్టేషన్లో, సర్కిల్ పరిధిలో, డివిజన్ పరిధిలో బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ సిబ్బందిచే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని. సెల్ఫోన్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించి సీఈఐఆర్ అప్లికేషనన్ను సద్వినియోగం చేసుకోవాలని, ఫోను పెద్దదైన చిన్నదైనా అందులో ఉన్న డాటా చాలా ముఖ్యమని ఇప్పుడు ఆన్లైన్ ట్రాన్జక్షన్స్ ప్రతి ఒక్కరు కూడా సెల్ఫోన్ ద్వారానే చేయడం జరుగుతుందన్నారు. ఫోన్ ఎక్కడ పడిపోయినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సీఈఐఆర్ పోర్టల్ లో డాటా ఎంట్రీ చేసుకోవాలని కమిషనర్ మేడమ్ గారు ప్రజలకు సూచించారు.

పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్న ఫోన్లను , పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు పోలీస్ కమిషనర్ మేడం గారికి, పోలీస్ సిబ్బందినికి ఆనందం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది స్వప్న, శ్రీకాంత్, రమేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో తెలంగాణ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు రేగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ 8000 కోట్లు గత మూడు సంవత్సరాలుగా విడుదల చేయలేదని, దీంతో వివిధ రకాలైన కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు తమ ధ్రువీకరణ పత్రాల కోసం కళాశాలకు వెళితే పలు ప్రైవేటు యాజమాన్యాలు ఫీజు చెల్లించనిదే సర్టిఫికెట్లు ఇవ్వబోమని చెప్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు పడుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో తెలంగాణ విద్యార్థి సమాఖ్య గా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ నాయకులు నితీష్, సాయికుమార్, మధుకర్, ప్రభాకర్ కిరణ్, మధు, అరుణ్, రఘు, పవన్, కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ నాయకుల అరెస్టును ఖండిస్తున్నాం

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్**



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** శాతవాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీ ని నియమించాలని అదేవిధంగా యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ముట్టడి చేస్తే విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించలేని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల తరఫున ప్రశ్నిస్తున్న ఏబీవీపీ విద్యార్థి నాయకులపై కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయించిదని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలో అయన మాట్లాడుతూ నాయకులు మల్యాల రాకేష్, పూసల సాయి విష్ణు, బమండ్ల నందు లను అర్ధరాత్రి దౌర్జన్యంగా అరెస్టు చేసి జైలుకు పంపించడం దారుణమన్నారు. అక్రమ అరెస్టులతో ఏబీవీపీ పోరాటాలను అడ్డుకోలేరని పేర్కొన్నారు.

# అక్రమంగా దాచిపెట్టిన ప్రభుత్వ రేషన్ బియ్యం ను పట్టుకున్న పోలీసులు



**అక్షర విజేత సిద్దిపేట** చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీం నగర్ గ్రామంలో ఆనరాశి ఉప్పలయ్య, ఆనరాశి కనకయ్య, ఆనరాశి బాలయ్య, ముగ్గురు కలిసి ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా దాచిపెట్టినారని నమ్మదగిన సమాచారం రాగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు చిన్నకోడూరు పోలీసులు సంయుక్తంగా వెళ్లి 10 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టుకున్నారు.చిన్నకోడూర్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూలి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం ఎంతో అవసరం!

**ఎంఈఓ బుచ్చా నాయక్.!!**



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండకేంద్రంలోనిఎంపీపీ ఎస్ గూడూరు పాఠశాల పిల్లలకు మధ్యాహ్న భోజనానికి స్టీల్ ప్లేట్స్ డాక్టర్ వంశీకృష్ణ , ఎం ఎస్ ఎన్ లాబొరేటరీస్ వారి సహకారంతో, గూడూరు పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చా నాయక్ , గూడూరు పాఠశాల హెచ్ఎం మాధవి మేడం సహోపాధ్యాయురాలు రేణుక మేడం, సిఆర్పి,రవీందర్ , శ్రీధర్ రావు ,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చంద్రవెల్లి గ్రామ వాస్తవ్యులు కామెర లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ అన్నారు. అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నిర్వాహకుడిగా శివకుమార్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పాడుగుల రాజేశ్వరీ-సంపత్ ల కుమారుడు పాడుగుల శివకుమార్ మండలంలోని ఇస్సిపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో 10వ తరగతి వరకు చదివిన తర్వాత ఇంటర్మీడియట్ చదువులకు మరిపెడలోని గురుకులంలో చదివి వృత్తిరీత్యా వ్యాయామ ఉపాధ్యాయుడిగా తన విధులు నిర్వహిస్తున్నాడు. 2012 నుండి ఖోఖో ఆటలో అత్యున్నత ప్రదర్శన కనబరుస్తూ ఎన్నోసార్లు వరంగల్ జిల్లా టీం నుండి ఆడి తనదైన రీతిలో గుర్తింపుగా పేరు తెచ్చుకొన్నాడు. తెలంగాణ టీం నుండి పాలు మార్లు క్రీడాకారుడిగా, కోచ్ గా గుర్తింపు పొందాడు. 2024-25 రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నిర్వాహకులుగా తాను పని చేసే పాఠశాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. హైదరాబాద్ లో ఖోఖో బాలుర జట్టుకి హెడ్ కోచ్ గా నియమితులు అయ్యాడు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ..నన్ను ప్రోత్సహించిన మేన మామ గుత్తికొండ బాలకృష్ణ, కోచ్ లు సురేష్, సదానందం, విజేందర్ లకి ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపాడు.

# ప్రమాదాల నివారణ గురించి బొల్లార్డ్స్ ఏర్పాటు



**అక్షర విజేత సిద్దిపేట** ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో మెయిన్ చౌరస్తాలు అంబేద్కర్ సర్కిల్, విక్టరీ చౌరస్తా,ముస్తాబాద్ చౌరస్తా, లలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ గురించి 100 బొల్లార్డ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులు ప్రజలు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐలు ఉమేష్, సదాశివరావు, రఘు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం డాక్టర్ ఏ చంద్రశేఖర్ వినాయక నవరాత్రుల సందర్భంగా ఏసిఆర్ బృంగి ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వినాయకుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ, వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరి కష్టాలు తొలగి సుఖ సంతోషాలతో జీవించే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బృంగి ఇంటర్నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ ప్రమీల చంద్రశేఖర్, పాఠశాల డైరెక్టర్ కుమారస్వామి, కళాశాల డైరెక్టర్ శివప్రసాద్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం.!!





**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు బాలు నాయక్, ఉపాధ్యక్షులు , జైల్ సింగ్, ప్రధాన కార్యదర్శి దశరథ్, కోశాధికారి విట్టల్, కార్యవర్గ సభ్యులు పాతులోత్ రవి ,దేవి సింగ్ మరియుకార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడానికి శివంపేట మండల మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల మాజీ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారావు, సుధాకర్, నరేష్, హనుమ, మంజియా, దుర్గయ్య, పాండ్యా, వారాల గణేష్, సత్య గౌడ్, శ్రీధర్, ప్రభు లింగం గౌడ్, ఆంజనేయులు, బిక్షపతి గౌడ్, శేఖర్ గౌడ్, తండా ప్రజలు, మరియు గణపతి నవరాత్రి ఉత్సవ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోతుగల్లు రోడ్లన్నీ మురికి కూపాలు

**-ఈగలు, దోమలకు ఆవాసాలు**

**-దుర్వాసన వెదజల్లే కేంద్రాలు**





**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలోని రోడ్లన్నీ మురికి కూపాలుగా మారాయి. దీంతో గ్రామంలోని రోడ్లన్నీ ఈగలకు, దోమలకు ఆవాసాలుగా..దుర్వాసన వెదజల్లె కేంద్రాలుగా మారి ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలకు గురవుతున్నారు. డ్రైనేజీ మురుగునీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో డ్రైనేజీ నిండి చెత్తాచెదారంతో పేరుకుపోవడంతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. డ్రైనేజీలోని మురుగునీరు బయటికి రావడంతో ఈగలు, దోమలు దుర్వాసనతో ప్రజలు విష జ్వరాల భారీన పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మురుగునీటితో నిండి ఉన్న డ్రైనేజీలను తక్షణమే శుభ్రం చేయించి..రోడ్లన్నీ బురదమయం కాకుండా చూడాలని పోతుగల్లు గ్రామస్తుడు నరెడ్ల రాజు అధికారులను కోరుతున్నాడు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణమైన ఆరోగ్యం

**-అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ మాధవి**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** పౌష్టికాహారంతోనే సంపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించి, ఇంటింటా వెలుగులు నింపాలని అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ మాధవి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాధవి గర్భిణీ స్త్రీలు, బాలింతలనుద్దేశించి మాట్లాడారు. నేటి కిషోర్ బాలికలే..రేపటి శక్తివంతమైన మహిళలుగా ఉండాలంటే..వాళ్లు రక్తహీనతకు గురికాకుండా సరైన పోషకాహారాలు..ఆకుకూరలు, పండ్లు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు కూడా సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజు ఒక పూట భోజనం, అన్నం, పాలు, గుడ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందని వివరించారు. అలాగే పుట్టిన బిడ్డకు తల్లి ఇచ్చే ముర్రుపాలు అమృతంతో సమానమన్నారు. బాలింతలు పిల్లలను ఆరోగ్యవంతంగా పెంచుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం, అంగన్వాడీ టీచర్స్, తల్లులు, ఆయాలు పాల్గొన్నారు.

# కేటీఆర్ సేన సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా జన్నె శ్రీకాంత్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** కేటీఆర్ సేన సోషల్ మీడియా భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా మొగుళ్ళపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన జన్నె శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి మరియు నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్ రావు జన్నె శ్రీకాంత్ కు నియామక పత్రాన్ని అందజేశారు.

# ఘనంగా కుంకుమార్చన పూజలు



**అక్షర విజేత మందమర్రి** మందమర్రి పట్టణం లోని బ్రహ్మం గారి ఆలయ సమీపన రెండవ జోన్లోని శ్రీ శ్రీ బాల వర సిద్ధి వినాయక ఆలయ మండపంలో బుధవారం సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు.కాలనీ మహిళలు పూజలోపాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూజా విధానాన్ని వివరించారు.ఆడవారు కుంకుమ పూజ చేస్తూ లలితా సహస్రనామం పారాయణం చేస్తున్న సమయంలో అమ్మవారు వారిలో తన రూపాన్ని చూసుకుంటుందనారు.వశిన్యాది దేవతలకు లలితా రహస్య సహస్రనామం చెప్పమని ఆజ్ఞాపించినప్పుడు అమ్మవారు వారితో 'పలికేది మీరైన మీలో ఉండి పలికించేది నేనే చెప్పారానారు.అలాంటి లలితా పారాయణం చేస్తు కుంకుమ పూజ చేస్తున్న స్త్రీ రూపంలో అమ్మవారు ఆనందంతో వారిలో తన రూపాన్ని చూసుకుంటుందనీ తెలిపారు.అంత కన్నా ఏమీ వరం కావాలి అమ్మవారి రూపంగా నీ రూపాన్ని అమ్మవారు భావించగానే నీ పాపములన్ని నశించి పోతాయి నీ దేహం మనసు పవిత్రం అవుతుందనీ పురాణాలు భావిస్తాయని తెలియజేశారు. అనంతరం భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బజరంగ్ కన్వీనర్ శ్రీరాములు



**అక్షర విజేత / పరకాల ప్రతినిధి** ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బజరంగ్ కన్వీనర్ శివరాములు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి చంద్రబాబు. వి. వి. ఆర్ కాంప్లెక్స్ పరకాలలోని వినాయకుని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు దేశ ప్రపంచ వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరూ చక్కగా భక్తిశ్రద్ధలతో పూజించడం జరుగుతుంది. ప్రజలందరూ కుల,మత వర్గ బేధం లేకుండా ఆధ్యాత్మికంగా కలిసి సంఘటితంగా ఉండాలని మనమందరం దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తూ సంస్కృతులను కాపాడుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో హిందూ సమాజం ఏకీకృతం రావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గండ్ర శ్రీనివాస్ రెడ్డి, కందుకూరి గిరి ప్రసాద్, సునీల్, మహేష్, రమేష్, అఖిల్, వెంకటేష్, పూజారి హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం



**అక్షర విజేత మందమర్రి** ఈరోజు మందమర్రి మున్సిపాలిటీ కమిషనర్ మందమర్రి మున్సిపల్ సమస్యల పైన వినీతిపత్రం ఇవ్వడం జరిగింది నార్లాపూర్ దొరల బంగ్లా పాల చెట్టు అంగడి బజార్ మార్కెట్ ఏరియాలో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలి.మార్కెట్ ఏరియా నార్లాపూర్ మందమర్రి బస్టాండ్ ఏరియాలోని మున్సిపాలిటీ వార్డులలో సిసి రోడ్లు వేయాలి.వీధిలైట్లు అన్ని వార్డులలో ఏర్పాటు చేయాలి.పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న.అర్హులైన వృద్ధులు వితంతువులు వికలాంగులు ఆసరా పెన్షన్ దారులకు పింఛన్ మంజూరు చేయాలి.సులబ్ కాంప్లెక్స్ మార్కెట్ ఏరియాలో బస్టాండ్ ఏరియాలో ఏర్పాటు చేయాలి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పెద్ద పెల్లి సత్యనారాయణ. జాతీయ నాయకులు.రామ్ శ్రీనివాస్.పట్టణ అధ్యక్షులు. రామటింగి దుర్గ రాజ్.ముల్కల్ల రాజేంద్రప్రసాద్ నారాయణ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# సరైన పోషణ..ఆరోగ్య తెలంగాణనే లక్ష్యంగా పోషణ మాసోత్సవాలు : సిడిపిఓ అవంతి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** సరైన పోషణ..ఆరోగ్య తెలంగాణనే లక్ష్యంగా పోషణ మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని ప్రీ స్కూల్ ట్రైనింగ్ సిడిపిఓ అవంతి అన్నారు. బుధవారం పోషణ మాసోత్సవాలను పురస్కరించుకొని పర్లపల్లి అంగన్వాడీ సెక్టార్ పరిధిలోని పర్లపల్లి-1 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార పదార్థాల ప్రదర్శనను నిర్వహించి..వాటి విలువపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రీ స్కూల్ ట్రైనింగ్ సిడిపిఓ అవంతి మాట్లాడారు. పోషణ లోపం లేకుండా ఉండే రామాలే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలు పని చేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఎదుగుదల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తూ..రక్తహీనత..తక్కువ బరువును అరికట్టేందుకు పెద్ద ఎత్తున పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. గర్భిణీ స్త్రీ మొదటి రోజు నుండి బిడ్డ పుట్టిన తర్వాత 2 సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాలు, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా ప్రతినెల తల్లి, బిడ్డల బరువులు, ఎత్తులు చూసి పోషకాహార లోపం ఉన్న పిల్లలకి వైద్యాధికారుల సూచన మేరకు అదనపు పోషకాహారం అందించి..సాధారణ స్థితికి తేవడంలో అంగన్వాడీలు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమం అనంతరం బాలింతలు, గర్భిణీ స్త్రీలతో పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని, పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత, హెల్త్ సూపర్వైజర్ జమున, స్కూల్ టీచర్స్, ఆశాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, సెక్టార్ అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# శివంపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు! : పులి మామిడినవీన్ గుప్తా !!



**అక్షర విజేత, శివంపేట.** ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పాత్రికేయులు కృషి చేయవలసిన అవసరం ఉన్నదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పి నవీన్ కుమార్ గుప్తా అన్నారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేట లోని మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పి నవీన్ కుమార్ గుప్త ఆధ్వర్యంలో శివంపేట మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ తో పాటు నూతన కార్యవర్గాన్ని ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించే విధంగా ఆ పాత్రికేయులు కృషి చేయవలసిన అవసరం ఉన్నదని సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా గోవింద్ చారి,ఉపాధ్యక్షులు బి నర్సింలు గౌడ్, కార్యదర్శి ఆర్ నాగేష్ ,కొండ సంపత్ చారి ,ఎస్ వెంకటేశం, కోశాధికారి షబ్బీర్, ప్రచార కార్యదర్శి ఆనంద్, సలహాదారులుగా డి సంతోష్ ,కే సత్యనారాయణ గౌడ్ కార్యవర్గ సభ్యులు గణేష్ కుమార్ చారి ,ఎండి ఖదీర్, బాలు నాయక్, పి పద్మాచారి ,సందీప్ ,ఆర్ శ్రీకాంత్, ప్రవీణ్ ,వెంకటేశం తో పాటు సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు. సన్మానించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బి అంజయ్య, వారాల గణేష్, ఎండి దావూద్ ,బి సత్తయ్య, ఈ శ్రీనివాస్ గౌడ్ ఈ శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, ఆచారి ,గౌరీ శంకర్ ,కే వెంకటేశం, సన్మానించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం జరుగు చెరువులను పరిశీలించిన డాక్టర్ బి. అనురాధ ఐపిఎస్



**అక్షర విజేత సిద్దిపేట** ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలి.నిమజ్జనం సందర్భంగా కొరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది.నిమజ్జనం జరిగే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి. రెండు చెరువుల వద్ద బారికేటింగ్ ఏర్పాటు చేయాలి, గుర్తించిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేయించాలి, సరియైన లైటింగ్ ఏర్పాటు చేయాలి. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలి. వినాయక నిమజ్జనికి వచ్చే వాహనాలు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ కనబడే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించాలి, మరియు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి. వివిధ వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, సిద్దిపేట అర్బన్ తహసిల్దార్ సలీమ్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్,సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ డిఈ ప్రేరణ, మున్సిపల్ ఏఈ అన్వేష్ రెడ్డి, మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే ఆర్గనైజర్లు, కార్యవర్గ సభ్యులు, ప్రజలు ప్రజా ప్రతినిధులు ఈ కింది సూచనలు సలహాలు పాటించాలి.

నిమజ్జనం కొరకు ఉపయోగించే వాహనం మంచి కండిషన్లో ఉండేటట్టు చూసుకోవాలి, మీరు ఎంచుకున్న తేదీలలో నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ నిమజ్జన కార్యక్రమంలో సాంప్రదాయ బద్ధంగా భక్తి పాటలు దేవుని పాటలు పాడుకుంటూ నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి. ఊరేగింపు సమయంలో బాణాసంచ కాల్చవద్దు, మరియు డీజే లకు అనుమతి లేదు, బాక్స్ టైపు రెండు స్పీకర్లు మాత్రం పెట్టుకోవాలి, నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో ఇతరులపై రంగు, గులాల్ మొదలగునవి చల్లవద్దు నిమజ్జన కార్యక్రమంలో అపరిచిత వ్యక్తులను నమ్మవద్దు, మరియు మద్యం సేవించి గణేష్ నిమజ్జనంలో పాల్గొనవద్దు, భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి ప్రశాంతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని ఆర్గనైజర్లకు సూచించారు. చెరువులు నిండుగా ఉన్నాయి కాబట్టి అందరూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, ఎలాంటి ప్రాణా నష్టం జరగకుండా ఇలాంటి అవంచనియ సంఘటన జరగకుండా ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలి.

జిల్లాలో ఉన్న వినాయక మండపాలు 2989 పూర్తిగా జియో ట్యాగింగ్ చేయడం జరిగింది, వర్ణ లేబుల్ మ్యాపింగ్ ద్వారా దీని ద్వారా నిమజ్జనానికి వెళ్లేటప్పుడు ఏ రూట్ లో వెళుతున్నారు, ఎక్కడికి వరకు వెళ్లారు పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి అధికారులు పర్యవేక్షించడానికి సులువుగా ఉంటుందని జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగింది. నిమజ్జన కార్యక్రమంలో ఎక్కడైనా వాహనం ఆగిపోతే వెంటనే ఆ ప్రదేశాన్ని గుర్తించి పోలీస్ సిబ్బందిని అక్కడికి పంపించడానికి సులువుగా ఉంటుంది.నిమజ్జనం జరిగే తేదీలు 15 తారీకు 9వ నెల నుండి 17 తారీకు 9వ నెల వరకు జరుగును.జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన కార్యక్రమానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత సిద్దిపేట** అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు. విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం. ఇష్టపడి చదివి మీరు ఎంచుకున్న గోల్ రీచ్ కావాలి. విద్యార్థి దశలో సమయం వృధా చేయవద్దు, సమయం ఎంతో విలువైనది. చదువుకు సమయానికి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన మరియు ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసిన వెంటనే లాంటి సమస్య ఉన్న ఒక చిట్టి రాసి బాక్స్ లో వేయాలని సూచించారు. దానికి సీక్రెట్ కి షీ టీమ్ బృందం వద్ద ఉంటుందని వారు వారానికి ఒకసారి వచ్చి కి ఓపెన్ చేసి అందులో ఉన్న ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటారని సూచించారు.

విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు,

ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు.ఒకసారి ఏదైనా తప్పు చేసి పోలీసు కేసు నమోదు అయితే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగం కూడా రాదు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ప్రమీల, అధ్యాపకులు సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగి.. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి

## -మరిపెడ కమాన్ బజార్ వినాయక మండపంలో మహా అన్నదాన కార్యక్రమం

**అక్షర విజేత మరిపెడ:-** విజయాలు కలిగించు వినాయక విఘ్నములు తొలగించు గననాథా అంటూ మరిపెడ మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాలల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు ప్రజాప్రతిని ధులు, నాయకులు హాజరై ప్రారంభించారు.



మరిపెడలోని కమాన్ బజార్ యూత్ బాయ్స్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో అన్నదాన దాత కొమ్మనబోయిన బిక్షం, కొమురమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆటంకాలు, విఘ్నాలు తొలగిపోయి ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నిండేలా విఘ్నేశ్వరుడి దీవెనలు లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కమాన్ బజార్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోతుల శ్యాం, బయ్య లక్ష్మణ్, వజ్జ దేవేందర్, కొమ్మనబోయిన బిక్షం,కొమురమ్మ,వజ్జ వెంకన్న నీలమ్మ,పోతుల వెంకన్న మంగమ్మ,పోతుల ఉపేందర్ యాకలక్ష్మి,వజ్జ మల్లయ్య శిరీష, పోతుల గోవర్ధన్ సుమలత,పోతుల ప్రవీణ్,సాయి, శివ, పోతుల సందీప్, గణేష్,నవీన్,వేణు, జస్వంత్,కమాన్ బజార్ యూత్ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేద్దాం




**అక్షర విజేత సిద్దిపేట** ఈ కార్యక్రమాన్ని గురించి వివరిస్తూ, స్వయం సహాయక సంఘ మహిళల ఆదాయ స్థాయిలను పెంపొందించి వైవిధ్యభరితమైన జీవనోపాధిని సృష్టిస్తూ మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపకల్పన చేశారని తెలిపారు. దీన్ని సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) తెలంగాణ రాష్ట్రంలో మహిళా శక్తి విధానాన్ని అమలు చేస్తోందని.మహిళలకు ఆసక్తి ఉన్న వృత్తి, నైపుణ్య రంగాల్లో శిక్షణను ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను కల్పించనుననట్లు పేర్కొన్నారు.

మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం ఉమ్మడి ప్రాసెసింగ్ కేంద్రాలతో పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక చిన్నతరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయనున్నారని. ఇందులో బాగంగా ఆసక్తిని కనబరిచే లబ్దిదారులకు యూనిట్ల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలు కూడా ఇప్పించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అవడంతో పాటు , భవిష్యత్తు తరాలకు మార్గనిర్దేశకంగా నిలిచేలా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా మత్స్య శాఖ అధికారి వరదారెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఏ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పలు వినాయక మండపాలను దర్శించుకున్న వైస్ చైర్మన్ నరసింహ గౌడ్



**అక్షర విజేత పటాన్చెరు** అమిన్ పూర్ మున్సిపాలిటీ లోని పలు వినాయక మండపాలను అమిన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ దర్శించుకున్నారు. సాయి భవాని కాలనీ, బీరంగూడ కమాన్ లలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఆయన దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహించుకుంటున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆ గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు మరియు కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. య%శ్రీశ్రీ% దర్శించుకున్న ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ముఖ్య నాయకులు లింగం గౌడ్, భాస్కర్ రెడ్డి, రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



**అక్షరవిజేత బయ్యారం** బయ్యారం మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని మాట్లాడుతున్న తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్ మాట్లాడుతూ జీవో317ద్వారా అన్యాయం జరిగిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల10వేల పోస్టులు అప్గ్రేట్ చేయాలి.నూతన పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.బదిలీ అయిన ఉపాధ్యాయులకు రిలీవ్ చేసి కొత్త పాఠశాలలకు పంపించాలి.ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న కరువు భత్యం,పిఆర్సి ప్రకటించాలి.గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న భాష,వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు అప్గ్రేడ్ చేయాలి.సర్వ శిక్ష అభియాన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోత్ శివ నాయక్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్,జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్,మండల అధ్యక్షులు భావసింగ్,ప్రధాన కార్యదర్శి శ్రీను,జిల్లా నాయకులు బిచ్చ,బాలాజీ,భాస్కర్,మోహన్ మురళి,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్




**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మండలం లో వరద ముంపు గ్రామలైన సీతారాం తండ, బాలిం ధర్మారం,ఉల్లేపల్లిల లో తానంచర్ల బొత్తల తండాలో వైద్యశిబిరాలు నిర్వహించారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ, సీతారామ్ తండ బాలిం ధర్మారం వైద్య శిభిరాలను తనిఖీ చేశారు ఈ శిబిరాల్లో మొత్తం 130 మందికి పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు ప్రజలు ఈ సీజన్ లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు ఇంటి పరిసరాల్లో లేకుండా జాగ్రత్త పడాలని, జ్వరాలు ఏమైనా వస్తే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ ,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల,ఝాన్సీ సూపెర్వైసోర్స్ సుదర్శన్,కృష్ణ ఆచార్యులు, ఏ ఎన్ ఎం ఎస్ పద్మ, రోజమణి,తులసి, రాములమ్మ,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో డిసిహెచ్ మాతృనాయక్ ఆకస్మిక తనిఖీ



అక్షరవిజేత, దేవరకొండ దేవరకొండ పట్టణ ప్రభుత్వ ఆస్పత్రికి బుధవారం డిసిహెచ్ మాతృ నాయక్ ఆకస్మిక తనకి చేశారు. హాస్పిటల్లోని ఐసీయూ వార్డ్,బ్లడ్ బ్యాంక్, జనరల్ వార్డు,చిన్న పిల్లల వార్డు, డయాలసిస్ వార్డులను పరిశీలించినారు. అనంతరం వైద్యులు, సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు.
దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ లో రెగ్యులర్ మత్తు డాక్టర్ లేకపోవడంతో డెలివరీ కోసం వచ్చే గర్భిణి స్త్రీలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.ఆ సమయంలో తప్పని పరిస్థితిలో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేసి పంపించడం జరుగుతుంది.
ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తాం అన్నారు పై అధికారులతో మాట్లాడి మత్తు డాక్టర్ని త్వరగా దేవరకొండ కు తీసుకొస్తాం అని అన్నారు హాస్పిటల్ ఆవరణలో స్వచ్ఛత,పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం వంద పడకల హాస్పిటల్ లో 150 పైగా ఇన్ పేషెంట్లు ఉన్నారు డ్యూటీలో ఉన్న డాక్టర్లను వివరాలను తెలుసుకున్నారు

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం ఆటపాటలతో అలరించిన విద్యార్థులు



అక్షర విజేత మందమర్రి లతా నవోదయ సైనిక్ స్కూల్ గణపతి దేవుడి ఊరేగింపు
మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ లో గల లతా స్కూల్, లతా నవోదయ సైనిక్ స్కూల్ నందు పూజలు అందుకున్న గణేష్ మహారాజ్ నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఎండి అజీజ్ , ట్రస్మ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. అత్యంత ఘనంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుకోవడానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ,డాన్స్ మాస్టర్ సాయి, సహకరించిన అందరికీ పాఠశాల ప్రిన్సిపాల్ లతా శ్రీ కరస్పాండెంట్ కె .నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# రహదారిపై స్టాపర్స్ ఏర్పాటు చేయడం జరిగింది

**-కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్**



అక్షర విజేత కొండపాక కొడకండ్ల స్కూలుకు వెళ్లే పిల్లలకు రాజీవ్ రహదారి దాటడానికి ఇబ్బందిగా ఉందని స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు, కొడకండ్ల గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బందితో కలసి స్కూలుకు వెళ్లే దారిలో రాజీవ్ రహదారిపై రెండు స్టాప్పర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులు మరియు స్కూలుకు వెళ్లే పిల్లలు రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా వాహనాలను గమనిస్తూ రోడ్డు దాటాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనదారులు వాహనాలు నడిపినచో ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. రోడ్డు దాటేటప్పుడు స్కూల్ పిల్లలు కూడా జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీల సమస్యలను సమూలంగా పరిష్కరించండి



అక్షర విజేత సిద్దిపేట బుధవారం కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి సిద్దిపేట మరియు గజ్వేల్ డివిజనులలో గల ఆర్ అండ్ ఆర్ కాలనీలలో సౌకర్యాలు మరియు ఆయా కాలనీలలో ఉంటున్న వారి వివరాలు పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలలో నిర్మించిన ఇండ్లు, కేటాయించిన లబ్ధిదారులు, ప్రస్తుతం ఆయా ఇండ్లలో ఉంటున్న వారి వివరాలు మరియు అలాట్ చేయని ఫ్లాట్స్ తదితర పూర్తి వివరాలతో మ్యాపింగ్ చేసి ఈ నెలాఖరులోగా అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అన్ని ఆర్ అండ్ కాలనీలలో చేపట్టిన త్రాగునీరు, విద్యుత్తు, డ్రైనేజ్, హెల్త్ సెంటర్, పాఠశాలలు, వైకుంఠధామాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ఉండాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్, సిద్దిపేట ఆర్డీవోలు బన్సీలాల్, సదానందం, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఈడబ్ల్యూఐడిసి, ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



అక్షర విజేత కొండపాక కొండపాక మండలంలోని బందారం గ్రామంలో పలువురు రైతులకు చెందిన మొక్కజొన్న పంటలను శాస్త్రవేత్తలు బుధవారం పరిశీలించారు. గ్రామానికి చెందిన నీల క్రిష్టయ్యకు చెందిన మొక్కజొన్న పంటకు పురుగుమందులు వాడి నష్టం జరిగిందని ఆరోపించడంతో తోర్నాల వ్యవసాయ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్ పల్లవి వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు కాండం తొలిచే పురుగు ఆశించడంతో దానికి సరైన పురుగుమందులు ఇవ్వకుండా పంట పెరుగుదలకు సంబందించిన మందుల ఇవ్వడంతో పురుగుల ఉధృతి పెరిగి పంట పూర్తిగా నష్టం జరిగిందని తెలిపారు. అలాగే సరైన పురుగుమందులను వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు మేరకు మాత్రమే వాడాలని పురుగుమందుల దుకాణ యజమానులు ఇచ్చే వాటిని వాడి పంటకు పాడు చేసుకోవద్దని అలాగే అధిక మోతాదులో అనవసరమైన మందులు వాడితే పంట పెట్టుబడి పెరిగి రైతులకు నష్టాలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ ఏఈఓ సంధ్య పాల్గొన్నారు.

# ఆగి ఉన్న కారును ఢీ కొట్టిన మరో కారు ముగ్గురికి తీవ్ర గాయాలు





అక్షర విజేత కొండపాక కొండపాక మండలం మీదినిపూర్ స్టేజి వద్ద ఆగి ఉన్న కారును మరో కారు ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ కు చెందిన మల్లేశం మహేష్ పర్వతాలు కారులో కొమరవెల్లి దేవస్థానానికి వెళుతున్న క్రమంలో మెదినీపూర్ స్టేజి వద్ద అదుపుతప్పి రోడ్డుపక్క నిలిచి ఉన్న కారుకు ఢీకొట్టింది. దాంతో ముందున్న రెండు కార్లకు వరుసగా ఢీకొనడంతో కార్లు ధ్వంసమయ్యాయి .హైదరాబాదు నుంచి వస్తున్న కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది గణేష్, మల్లేశం చేరుకొని ప్రథమ చికిత్స చేసి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలి జిల్లా కలెక్టర్ మను చౌదరి



అక్షర విజేత కొండపాక పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా చురుగ్గా ఎదగాలంటే మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందివ్వాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు కొండపాక మండలం మర్పడగ
ఎస్సీ కాలనీలోని అంగన్ వాడీ కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులు, బాలింతలు గర్భిణీస్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. పిల్లలు ఆరోగ్యంగా చురుగ్గా ఎదగాలంటే మెనూ ప్రకారం పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని అంగన్ వాడీ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా అంగన్ వాడీ భవనం చుట్టూ కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమైనదని పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు పాడుతూ డ్యాన్స్ చేసిన రైమ్స్ ను చూసి జిల్లా కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి ఎల్లయ్య, సిడిపిఓ రమాదేవి, కొండపాక తాసిల్దార్ దిలీప్ , ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న నింధితురాలు, సహకరించిన మరో వ్యక్తి అరెస్ట్.

-మీడియాలో రిపోర్ట్స్ గా పెట్టిస్తానట్టు అధిక మొత్తంలో డబ్బులు వసూలు..

-అక్రిడేషన్ కార్డ్స్ ఇప్పించి ప్రభుత్వం ద్వారా వచ్చే డబుల్ బెడ్ రూమ్స్, ఫ్లాట్స్ ఇప్పిస్తా అంటూ మోసాలు..

-వివారలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ -శేషాద్రిని రెడ్డి.



అక్షర విజేత వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవా డ మండలంలోని చింతలటాన గ్రామము, R/R కాలానికి చెందిన చొక్కారపు వనజ d/o మల్లయ్య అనే మహిళ గత కొన్ని సంవత్సరాల నుండి తాను ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నానని వేములవాడ చుట్టూ ప్రక్క గ్రామాలకు చెందిన యువకులను మోసపూరితమైన మాటలు చెప్పి ప్రింట్ &ఎలెక్ట్రానిక్ మీడియా నందు రిపోర్టర్లుగా పెట్టిస్తానని, జిల్లాలో తనకు చాలామంది పెద్ద పెద్ద ప్రభుత్వ అధికారులు పరిచయం ఉన్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో తాను ఏది చెబితే అదే ప్రభుత్య అధికారులు చేస్తారని నమ్మించి అక్రిడేషన్ కార్డు ఇప్పించి ఇట్టి కార్డ్ ద్వారా ప్రభుత్యం నుండి వచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల ప్లాట్లు మరియు ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ భూములు ఇప్పిస్తానని చెప్పి 2019 సంవత్సరంలో మల్యాల గ్రామానికి చెందిన రొండి చంద్రయ్య వద్ద నుండి దాదాపు 16,00,000/-రూపాయలు తీసుకొని మోసం చేసినది. అదేవిధంగా చందుర్తి మండలం లోని రామన్నపేట గ్రామమునకు చెందిన పేద రైతు ఆరుట్ల ఆది మల్లయ్యకు మూడు ఎకరాల వ్యవసాయ భూమిని తంగళ్ళపల్లి మండలంలోని సారంగాపూర్ గ్రామ శివారులో ఇప్పిస్తానని చెప్పి నమ్మించి దాదాపు 10,00,000/- రూపాయలు తీసుకొని చొక్కాల వనిజ మోసం చేసింది.

మోసపోయిన బాధితుల పిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితురాలని మరియు నిందితురాలికి సహకరించిన మాల్యాల గ్రామానికి చెందిన పీసరి శ్రీనివాసును అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని వేములవాడ ఏఎస్పీ తెలిపారు..

చొక్కాల వనజ చేతిలో మోసపోయిన భాదితులు ఎవరైనా ఉంటే సమీప పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని, బాధితులకు అండగా ఉండి పూర్తి సహకారం అందిస్తామని వేములవాడ ఏఎస్పీ తెలిపారు.

# చింతల బొగడ వినాయకుని లడ్డూను 32 వేలకు కైవసం చేసుకున్న ద్యాచారం రాములు

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ మండల పరిధిలోని నారాయణ పూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన చింతల బొగడ వినాయకుని లడ్డు వేలంపాటలో పాల్గొని 32వేల రూపాయలకు ద్యాచారం రాములు లడ్డును కైవసం చేసుకున్నారు. వినాయకుడు 5 రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న తర్వాత వినాయకుని బుధవారం నిమజ్జనం చేశారు. చిన్న లడ్డును బాకాపురం మల్లయ్య వేలంపాటలు పాల్గొని 15 వేల రూపాయలకు దక్కించుకున్నారు. స్వామి దగ్గర ఉన్న కలశంను ద్యాచారం వేణు కుమార్ 20 వేలకు వేలం పాటలో పాల్గొని దక్కించుకున్నారు. స్వామి దగ్గర ఉన్న సేపు పండును ద్యాచారం శేఖర్ 8 వేల రూపాయలకు తీసుకున్నారు. ఐదు రోజుల నుండి భక్తుల నుండి పూజలు అందుకున్న వినాయకున్ని నిమజ్జం చేశారు. ఈ సందర్భంగా చింతల పొగడ గ్రామంలోని ప్రజలు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.



# గణేష్ నిమజ్జనంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

– ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



అక్షర విజేత అలంపూర్ బీచుపల్లి కృష్ణానదిలో బుధవారం గణేష్ నిమజ్జనం జరుగుటకు ఎక్కువ అవకాశం ఉన్నందున జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు నిమజ్జనం జరిగే ప్రాంతం అయిన బీచుపల్లి దగ్గర కృష్ణ నదిలో నిమజ్జన ప్రాంతాలను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన భద్రత చర్యలను ,పోలీస్ బందోబస్తును నిమజ్జనానికి ఏర్పాటు చేసిన క్రేన్లను పర్యవేక్షించారు. నది ప్రవాహానికి దగ్గరలో భద్రత కోసం,ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసిన బారికేట్స్ నీ పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. నదిలో నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్ల తో ఎస్పీ మాట్లాడారు నదిలో నీటి ప్రవాహం ఎంతవరకు రావచ్చు, ఎలాంటి ఏర్పట్లు,అలాగే ఫైర్ సిబ్బంది ఏర్పాటు చేసుకున్న సదుపాయాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన పాయింట్ దగ్గర మెడికల్ ఎమర్జెన్సీ సదుపాయాన్ని కూడా సంబంధిత అధికారులతో ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. బీచుపల్లి దగ్గర ఇప్పటి వరకు ఎన్ని విగ్రహాలు నిమజ్జన అయ్యవి, ఇతర జిల్లాల నుండి ఎన్ని విగ్రహాలు వచ్చాయి , ఇంకా ఎన్ని రావచ్చు, మన జిల్లా నుండి ఎన్ని వచ్చాయి తదితర వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం అయా శాఖల అధికారుల సమన్వయంతో గణేష్ నిమజ్జనం ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా శాంతియుతంగా జరిగేలా చూడాలని అలంపూర్ సి. ఐ రవిబాబు కు ఎస్పీ సూచించారు.

ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ కె .సత్యనారాయణ , ఆలంపూర్ సిఐ రవి బాబు, ఇటిక్యాల ఎస్సై వెంకటేష్, బీచుపల్లి సెక్రటరీ, ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అపదలో వున్నా వారికీ అపర సంజీవనిగా 108

అక్షర విజేత కొండపాక అత్యవసర పరిస్థితి లో గోల్డెన్ హావర్ లో ప్రాథమిక చికిత్స...24/7 సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్న "108"...సుశిక్షితులైన పారామెడికల్ సిబ్బందితో వైద్య సేవలు...ఆసుపత్రి స్థాయికి సమానంగా "108" అంబులెన్స్ సేవలు... అత్యవసర మెడికల్ సామాగ్రి, టెక్నాలజీ తో మెరుగైన వైద్యం... జిల్లాలోనే అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న కొండపాక 108 సిబ్బంది మరియు అవార్డులు మరియు రివర్డులు తీసుకోవటం లో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్నారు....కొండపాక







"108"వాహనం గడిచిన 8 నెలలుగా చేసిన మొత్తం కేసుల వివరాలు : మొత్తం కేసులు :833, డెలివరీ కేసులు :141, రోడ్డు ప్రమాదాలు :162,ఛాతి నొప్పి :24,పాముకటు 11,పురుగుల మందు తగిన కేసులు :57,కడుపునొప్పి, దమ్ము, జేరం, మొదలగునవి :438....

ఉమ్మడి మెదక్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ సిద్దిపేట జిల్లా 108 కోఆర్డినేటర్ అప్రోచ్ అప్రోజ్ మెడికల్ టెక్నీషియన్ ఇద్దరు ఇద్దరు పైలట్స్ వుంటారు...

# వీర శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



అక్షర విజేత నంగునూర్:- నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజు వీర శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్నదాత చేర్యాల రమాదేవి రాజు మాట్లాడుతూ వినాయకుడు అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచేవాడు అని ఆ గణేష్ దయవల్ల తిమ్మాయిపల్లి గ్రామ ప్రజలలు సుబిక్షంగా ఉండాలని, అని అన్నారు ఈ కార్యక్రమంలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ మెంబర్స్, గ్రామ భక్తులు చిన్నారులు తదితరులు అన్నారు

# మెదక్ కేథిడ్రల్ చర్చిని సందర్శించిన సిర్పూర్ ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి మెదక్ జిల్లా కేంద్రంలోని 100 ఏళ్ల చరిత్ర గల కేథిడ్రల్ చర్చిని బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా తమ చర్చికి విచ్చేసిన ఎమ్మెల్యేను పాస్టరేట్ కమిటీ వారు సాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సభ్యులకు పెరటి కోళ్ల పంపిణీ



అక్షర విజేత కొండపాక కొండపాక మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో గ్రామ సంఘాలలో గల మహిళా సభ్యులకు పెరటి కోళ్ల ను దుద్దెడలో బుధవారం ఎంపీడీవో వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు.మండలం మొత్తం గ్రామాలకు కలిసి 2500 కోడి పిల్లల్ని తేపించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఆరు వారాల కోడి పిల్లకు రూ105 రూపాయల చొప్పున లబ్దిదారులు మహిళా సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాగ్దుం అలీ, సీసీలు, పంచాయతీ కార్యదర్శి తదితరులున్నారు.

# గణపయ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి వంగ రాజేశ్వర్ రెడ్డి



అక్షర విజేత నంగునూర్:- సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలంలోని రాజగోపాల్ పేట, జేపీ తాండా గ్రామాలలోని వినాయకులను దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవునికి సేవ చేయడం అదృష్టం గా భావిస్తున్న మీ గ్రామాల్లో వినాయకుల పూజ లకి ఆహ్వానించడం సంతోషంగా భావిస్తున్న ఆ వినాయకుడు ఆశీస్సులతో మనమందరం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంతున్నాను అని మాట్లాడరు.ఈ కార్యక్రమం లో భూక్యా బిక్షపతినాయక్ ,గోవిందరం రావి, అప్పాల శేఖర్ , పెంబర్తి అనిల్ , బాలకృష్ణ మహేష్ నాగరాజు,శ్రీకాంత్ అశోక్ భరత్ శంకర్ నరేష్ ,గ్రామ ప్రజలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలకు పిట్లం విద్యార్థిని





**అక్షర విజేత పిట్లం** ఈ నెల 9 వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వంచలో జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో టోర్నమెంట్లో మంచి ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిట్లం 8వ తరగతి విద్యార్థిని జి.మహాలక్ష్మి ఈ నెల 13న నుండి 15 వరకు ఖమ్మంలోని కల్లూరు మిని స్టేడియంలో జరిగే 34వ రాష్ట్రస్థాయి ఖో ఖో సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ సంజీవులు గారు తెలియజేశారు. ఈ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు దేవి సింగ్ గారు మరియు ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు.

## యూట్యూబ్‌లను చూస్తే రేవంత్ రెడ్డి వెన్నులో వణుకు

### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**అక్షరవిజేత మెదక్ :** కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపిస్తున్న యూట్యూబ్‌లను చూస్తే రేవంత్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. నర్సాపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

ఫార్మాసిటీ, మెట్రో రైలు విషయంలో రేవంత్ రెడ్డి రూట్ మార్చారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలో ఏ గ్రామానికి వెళ్లినా రూణమాఫీ కాలేదని చెబుతున్నారు. రుణమాఫీ కాలేదని నిరసన తెలుపుతూ కాంగ్రెస్ నాయకులను రైతులు బంధిస్తున్నారు. రేవంత్ రెడ్డి తొందరపాటు వల్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

రాష్ట్రంలో 50 శాతానికి మించి రుణమాఫీ కాలేదు. 41 లక్షల మందికి రుణమాఫీ అవ్వాల్సి ఉంటే 21 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. చివరకు రైతుబంధు కూడా ఎగ్గొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు సార్లు రుణమాఫీ చేసింది. దొడ్డు వడ్లకు బోనస్ అని మేనిఫెస్టోలో ప్రకటించారు. ఇప్పుడేమో సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటున్నారు. బోనస్‌ని బోగస్ చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు.

10 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయలేదు. సర్పంచులను కదిలిస్తే కన్నీళ్లు బయటకు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో ప్రతినెల పల్లె ప్రగతికి నిధులు వచ్చాయి. ఇప్పుడు నిధులు కరువయ్యాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టణాలను, గ్రామాలను గాలికి వదిలేసి, హైడ్రా పేరిట డ్రామాలు చేస్తున్నారు. కేంద్ర ఉపాధి హామీపై ఇచ్చిన రూ. 800 కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం దారి మళ్లించింది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ రెడ్డి ఖతం చేశారు. రియల్ ఎస్టేట్ కూడా పూర్తిగా పడిపోయిందని హరీశ్‌రావు తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్టు



**అక్షర విజేత కొండపాక** గంజాయి అక్రమ రవాణా నియంత్రణపై పోలీసులు నిఘా పెట్టారు.ఈ క్రమంలో మంగళవారం నమ్మదగిన సమాచారం గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వివరాల్లోకెళ్తే మేరకు నలుగురు వ్యక్తులు పొన్నాల గ్రామంలో నుండి రెండు మోటార్ సైకిల్ పై నిషేధిత గంజాయి సరఫరా చేయుటకు సిద్దిపేటకు వస్తున్నారని సమాచారం రావడంతో ఎస్సై చంద్రయ్య సిబ్బందితో వాహనలు తనిఖీ చేయగా నాచారం సాయికుమార్ పొన్నాల గ్రామం, కోటగళ్ల ఆదర్శ్ పొన్నాల గ్రామం, తలారి రాకేష్ దుద్దెడ గ్రామం, దయ్యాల శ్రీకాంత్ దుద్దెడ గ్రామం నలుగురు వద్ద నుండి 50 గ్రాముల నిషేధిత గంజాయిని నాలుగు సెల్ ఫోన్లు రెండు మోటారు సైకిళ్ళు స్వాధీన పరుచుకున్నారు. నిందితులు గంజాయికి తాగడానికి అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో గంజాయిని ఇతరులకు అమ్మడానికి నిర్ణయించుకొని దానికి అనుగుణంగా అక్రమ వ్యాపారం చేస్తున్నారు. అట్టి గంజాయిని సిద్దిపేట పట్టణంలో ఇతర గ్రామాలలో ఎక్కువ ధరలకు అక్రమంగా అమ్ముతూ లాభం పొందుతున్నారు. స్వాధీన పరుచుకున్న గంజాయి విలువ మొత్తం రూ. 1250 ఉంటుంది. మిగతా నలుగురు నిందితులు దండు రాజేష్, గంగుల గణేష్, ప్రణయ్, బుక్యా అనిల్ పరారిలో ఉన్నారన్నారు. కేసు పరిశోధన చేసి త్వరలో వారిని పట్టుకుంటామని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ రావు తెలిపారు.

## మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే మార్గాలపై అన్వేషణ చేయండి..

- దేవాలయ పరిసరాల్లో మాంసాహార, మద్యం దుకాణాలను తొలగించాలి
- సింగరేణి క్వార్టర్స్ లో పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలి
- సర్వసభ్య సమావేశానికి హాజరవ్వని అధికారులపై చర్యలు తీసుకోవాలి
- భూపాలపల్లిలో జరిగిన మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే అన్ని మార్గాలపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అన్వేషణ చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు సూచనలు చేశారు. భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ ఛైర్మన్ సెగ్గెం వెంకటరాణి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అధికారులు ప్రభుత్వ అభివృద్ది పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, సీఎస్ఆర్ నిధులు ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగించాలని,కార్మికుల నివాస గృహాలకు నీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని అన్నారు. సింగరేణి సంస్థ గనులు ఏర్పాటులో ప్రజాభిప్రాయ సేకరణలో ఆ ప్రాంత అభివృద్ధి భాద్యత మేము తీసుకుంటామని చెప్పారని, ఇపుడు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం సరికాదని అన్నారు. సింగరేణి పరిధిలో ఉన్న అన్ని వార్డులల్లో వ్యర్ధాలు తొలగించడం లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా, సింగరేణి జీఎం సర్వసభ్య సమావేశానికి ఎందుకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్, సింగరేణి వారు ఒకరి మీద ఒకరు అబద్ధాలు చెప్పుకుంటూ నాలుగున్నర సంవత్సరాల నుండి వ్యర్ధాలు తీసిన పాపాన పోలేదని అన్నారు.మున్సిపల్ ఆస్థుల పరిరక్షణకు ఐరన్ ఫెన్సింగ్ వేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే విధముగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువు శిఖాలల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారని, ప్రభుత్వ భూములు పరిరక్షించకపోతే మనం ఉండి దేనికి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాద్యత మీకు లేదా అంటూ మునిసిపల్ కమిషనర్ ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. కుక్కలు, కోతుల బెడద తీర్చేందుకు గతంలో కౌన్సిల్ ఆమోదం తెలిపినా, ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. స్వచ్ఛ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయాలని, ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. ప్రతీ కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తున్నా ఎందుకు చేయడం లేదని అన్నారు. ప్రతి సమావేశంలో ఈ అంశాలనే చర్చిస్తున్నాము కదా ఇబ్బంది ఉంటే కలెక్టర్ లేదా నా దృష్టి కి తేవాలి కదా? ఎన్నాళ్లు పెండింగ్లో పెడతారని అన్నారు. భూపాలపల్లి పట్టణంలో ప్రధాన రహదారి వెంట డివైడర్ల మధ్యలో ఉన్న కోనోకార్పస్ చెట్లను నరికి, తిరిగి వాటి స్థానంలో మరో రకం చెట్లను నాటడంలో ఎందుకు దృష్టి పెట్టడం లేదని కమిషనర్ ను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. భూపాల పల్లిలో గంజాయి, డ్రగ్స్ ను అరికట్టాలని పోలీస్, ఆబ్కారీ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పరిమితికి మించి లోడుతో వెళ్తున్న ఇసుక లారీలపై చర్యలు తీసుకోవాలాని అన్నారు. భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలో మంజూరునగర్, జయశంకర్ సర్కిల్, అంబేద్కర్, రాజీవ్ గాంధీ తదితర సర్కిళ్లని అభివృద్ధి చేయుటకు అంచనాలు తయారు చేయాలని సూచించారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com